# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 12 | ఫిబ్రవరి, 2026 | పేజీలు : 06




## వైభవంగా ముస్తాబవుతున్న శివాలయాలు

**ప్రజాపక్షం/నెక్కొండ :** మహాశివరాత్రి మహోత్సవానికి వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని శివాలయాలు ముస్తాబవుతున్నాయి. కాకతీయుల కాలం నాటి చారిత్రాక కట్టడాలైన పలు గ్రామాల శివాలయాలు శివనామస్మరణతో మారుమోగుతున్నాయి. ముఖ్యంగా పనికర గ్రామంలోని పురాతన తరువాయి 2లో...





# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

### ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ దివాకర టిఎస్

**ప్రజాపక్షం/ములుగు :** ములుగు కొత్త మున్సిపాలిటీలోని వార్డు నెంబర్ 14 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైందని పేర్కొన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నిర్భయంగా ఓటు వేయాలని స్థానిక సుపరిపాలనలో భాగస్వాములు కావాలని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. దివ్యాంగులు, వృద్ధుల సౌకర్యార్థం ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ర్యాంప్స్ నిర్మించడమే కాక వీల్ చైర్స్‌ను అందుబాటులో ఉంచామన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 18 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి పోలింగ్ స్టేషన్‌లో అక్కడి అధికారులకు చూయించి ఓటర్లు తమ ఓటు వేసేందుకు అవకాశం కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తన ఓటు హక్కును అందోల్ జోగిపేట మున్సిపాలిటీలోని 9వ వార్డులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ 13లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



# మా అభ్యర్థి గల్లా ఎందుకు పట్టుకున్నావ్?

### పోలీసులతో జగ్గారెడ్డి వాగ్వివాదం

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సంగారెడ్డిలో మున్సిపల్ ఎన్నికలు బుధవారం ఉదయం 7గంటల నుండి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సాయంత్రానికల్లా ఒక్కసారిగా పరిస్థితి ఉద్రిక్తతంగా మారిపోయింది. సంగారెడ్డి ఇందిరా నగర్‌లోని 34 వార్డులోని పోలింగ్ కేంద్రంలో రిగ్గింగ్ జరుగుతుందని టిపిసిసి ప్రసిడెంట్ జగ్గారెడ్డికి సమాచారం అందించడంతో ఆయన అక్కడికి హుటాహుటిన చేరుకున్నారు. నాయకులు, కార్యకర్తలు జరిగిన విషయాన్ని జగ్గారెడ్డికి చెప్పడంతో ఒక్కసారిగా పోలీసులపై రెచ్చిపోయారు. మా అభ్యర్థి రిగ్గింగ్ జరుగుతుందని సిఐ శివకుమార్‌కు తెలియపరచడంతో ఆయన ఆదుపు చేయకపోగా మెడ పట్టుకొని కొడతావా అంటూ జగ్గారెడ్డి వాగ్వివాదానికి దిగారు. సిఐ తరువాయి 2లో...



# పోలింగ్ కేంద్రాల్లో కలెక్టర్ పరిశీలన

### బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్

**ప్రజాపక్షం/రామాయంపేట :** ఓటు హక్కును బాధ్యతగా ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. బుధవారం రామాయంపేట మున్సిపాలిటిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తరువాయి 2లో



34,367 మంది వినియోగించుకున్న ఓటు హక్కు

పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

# భూపాలపల్లిలో 65.18 శాతం పోలింగ్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తయిన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, హన్‌మాన్‌నగర్‌లో ఉన్న మాస్టర్ మైండ్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి సందర్శించి, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో 52,726మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తరువాయి 2లో

# ఒంటరితనం భరించలేక వ్యక్తి ఆత్మహత్య


ప్రజాపక్షం/రఘునాథపల్లి: ఒంటరితనం భరించలేక ఓ వ్యక్తి మానసిక క్షోభకు గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. దీనిపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లక్ష్మి తండాకు చెందిన నెతావత్ తిరుపతి (24) తనకున్న భూమిలో వ్యవసాయం చేసుకుంటూ ఒంటరిగా జీవిస్తున్నారు. తిరుపతి తల్లిదండ్రులు 8 సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన పోచంపల్లి మండలం, శివారెడ్డి గూడెం గ్రామంలో కూలీ పనుల కోసం వెళ్లి అక్కడే కూలి పనులు చేస్తూ జీవిస్తున్నారు. ఈ క్రమంలో అతను గత కొన్నాళ్ళుగా ఒంటరితనంతో బాధపడుతూ తీవ్ర మానసిక ఒత్తిడికి గురై మంగళవారం రాత్రి ఇంట్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో మృతుని బంధువులు చూసి తల్లిదండ్రులకు, స్థానికులకు సమాచారం అందించారు. అనంతరం వారు పోలీసులకు సమాచారం అందించగా, అక్కడికి చేరుకున్న పోలీసులు మృతుని తండ్రి నేతావత్ చందర్ ఇచ్చి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైభవంగా ముస్తాబవుతున్న శివాలయాలు

(మొదటిపేజీ తరువాయి)

శివాలయం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆలయ ప్రాంగణం శుభ్రపరిచిన భక్తులు పూలతో, తోరణాలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నుండే భక్తులు స్వామివారిని దర్శించుకొని అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహించేందుకు సన్నద్ధమబుతున్నారు. తమకు తోచిన తీర్థ ప్రసాదాలు సమర్పిస్తూ, ఓం నమః శివాయ నినాదాలతో గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. సాయంత్రం వేలాది దీపాలతో ఆలయం ప్రకాశవంతమై, భక్తుల హృదయాలలో భక్తి జ్యోతి వెలిగించనుంది. మహాశివరాత్రి సందర్భంగా నెక్కొండ మండలంలోని శివాలయాలు భక్తజన సందోహంతో కిటకిటలాడుతున్నాయి.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే



ప్రజాపక్షం/తొర్రూరు : పట్టణ కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా తొర్రూరు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 16 వార్డులో ఓటు హక్కు కలిగి ఉన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాధారణ ఓటరుగా పోలింగ్ కేంద్రానికి బైక్‌పై వచ్చి క్యూ లైన్‌లో నిలిచి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# చెత్త తరలింపు వాహన కదలికలపై దృష్టి

నగర మేయర్ గుండు సుధారాణి



ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : చెత్త తరలింపు వాహన కదలికలపై దృష్టి సారించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియ ప్రధాన కార్యాలయంలో గల ఐసిసిసిను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి చెత్త తరలింపు వాహన సంబంధ సమాచారాన్ని అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ స్వచ్ఛ ఆటోల పనితీరును అడిగి తెలుసుకొని స్వచ్ఛ ఆటోలు ఏ ప్రాంతంలో నైనా 30 నిముషాల కంటే ఎక్కువ సమయం ఒకే చోట నిలిచి ఉన్నట్లు సూచించినా, అనివార్య కారణాల వలన రూట్ ఆప్టిమైజేషన్, మ్యాపింగ్‌లో ఏమైనా సమస్యలు ఏర్పడితే రూట్ క్యాంపియన్సీ రిపోర్ట్ ప్రకారం స్థానికంగా విధులు నిర్వహించే సానిటరీ ఇన్స్‌పెక్టర్, డ్రైవర్‌లకు సమాచారం అందజేసి అందుకు గల కారణాలను రిమార్క్ స్టేషన్‌లో చెత్తను వేయడం, తరలించడానికి ఎంత సమయం పడుతుందని ఎన్ని ట్రిప్పులు వేస్తున్నాయో రెగ్యులర్‌గా నమోదు చేస్తూ మానిటరింగ్ చేయాలని ఎఫ్ఎస్‌టిపికి మల వ్యర్థాలను తరలించే వాహనాలు ఏటు వైపు వెళుతున్నాయో పరిశీలించాలని సూపర్‌వైజర్‌లకు ఫోన్ ద్వారా సమాచారం అందజేసి అట్టి వాహనాల కదలికల మానిటరింగ్ నిర్వహించాలని బహిరంగంగా మల వ్యర్థాలను డంప్ చేస్తే సంబంధిత వాహన యాజమాన్యానికి పెనాల్టీ విధించాలని చెత్త తరలింపు ట్రాక్టర్‌లు టిప్పర్‌లు, డంపర్ ప్లేసర్‌లు రాంపూర్ డంప్ యార్డుకు వెళుతున్నాయో లేదో నిత్యం పర్యవేక్షించాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఐసిసిసి ఇన్‌చార్జి తేజస్వీ, ఐటి మేనేజర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం పోలింగ్ లక్ష్యం : కలెక్టర్



ప్రజాపక్షం/జనగామ : జిల్లాలోని రెండు మున్సిపాల్టీల్లో వంద శాతం పోలింగ్ లక్ష్యంగా పెట్టుకున్నామని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. బుధవారం జనగామ పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లాలో రెండు మున్సిపాల్టీలు ఉండగా జనగామలో 30 వార్డులు 44వేల 45 మంది ఓటర్లు, స్టేషన్‌ఘనపూర్‌లో 18 వార్డులు 18వేల 550 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వంద శాతం పోలింగ్ లక్ష్యంగా పనిచేయడం జరిగిందన్నారు. ఇందు కోసం పలు విధాలుగా ప్రచారం చేశామన్నారు. గతంలో పోలిస్తే జనగామలో ఎక్కువ శాతం పోలింగ్ జరిగిందన్నారు. స్టేషన్‌ఘనపూర్‌లో ఎక్కువగా పోలింగ్ జరిగిందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత ముఖ్యమైందని, ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. సుదూర ప్రాంతాల నుండి సైతం ఓటర్లు వచ్చి ఓటు వేశారన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగిందని, ఈ నెల 13న ఏకశిల బిఈడి కళాశాలలో ఓట్ల లెక్కింపు జరగనుందన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ముఖ్య నాయకులు





ప్రజాపక్షం/భూపాలపల్లి : మున్సిపల్ ఎన్నికల్లో పుర ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 30 వ వార్డులో శాసన మండలి ప్రతిపక్ష నేత మాజీ స్పీకర మధుసూదనా చారి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మున్సిపల్ ఎన్నికల్లో 27 వార్డులోని పోలింగ్ బూత్ నంబర్ 75లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## మండల విద్యాధికారికి ఘన సన్మానం



ప్రజాపక్షం/మహాదేవపూర్ : మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం మండల విద్యాధికారి పురుషోత్తం రెడ్డిని మాజీ మండల విద్యాధికారి శంకరయ్య శాలువాతో సత్కరించి సన్మానించారు. ఇటీవల నూతనంగా మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన మండల విద్యాధికారి పురుషోత్తం రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి వెంకటేశ్వర్లు,మెసెంజర్ చిర్ర శ్రీనివాస్,తదితులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానం కొనసాగించాలి

ప్రజాపక్షం/జనగామ టౌన్: ఉద్యోగులకు నిరాకరిస్తున్న పీఈఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రావు, ఎం వెంకటేష్ అన్నారు. నేడు నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు టీఎస్ యూటీఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. పేదలను కొట్టి పెద్దల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న కేంద్రం, మెజార్టీ వర్గాల ప్రయోజనాలను పిడికెడు మంది పెద్దల కోసం తాకట్టు పెడుతుందన్నారు. సమస్యల సాధన కోసం కార్మిక, కర్షక వర్గాలు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో కలెక్టర్ పరిశీలన

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. అంతకు ముందు మండల పరిషత్ కార్యాలయంలో స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెలవురోజు కాలక్షేపం చేయకుండా శతశాతం ఓటింగ్ జరిగేలా చూడాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు అందరికి సమానం ఉంటుందన్నారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటి పరిధిలో 148 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుండి పోలింగ్ ప్రారంభమైందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పోలింగ్ కేంద్రంలో సిసి టీవీ కెమెరాలు వెబ్ కాస్టింగ్ ద్వారా కలెక్టరెట్ కార్యాలయం పోలీస్ హెడ్ క్వార్టర్ నుండి పర్యవేక్షణ చేస్తున్నట్లు వివరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు తాగునీరు, మరుగుదొడ్లు షామియానాలు, కుర్చీలు, వృద్ధులకు వీల్‌చైర్లు సదుపాయం కల్పించినట్లు తెలిపారు. పోలింగ్ సరళిని అదనపు ఎస్‌పి మహేందర్ పరిశీలించి భద్రతపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## మా అభ్యర్థి గల్లా ఎందుకు పట్టుకున్నావ్?

(మొదటిపేజీ తరువాయి)

శివకుమార్‌పై అక్కడే ఉన్న ఏఎస్‌పి రఘునందన్‌కు ఫిర్యాదు చేసారు. సిఐ శివకుమార్, బీఆర్ఎస్ పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారని, గత పది సంవత్సరాలుగా టీఆర్ఎస్ పార్టీకి పనిచేస్తున్నారని, గతంలో గంజాయి బ్యాచ్‌తో సంబంధాలు ఉన్నాయని జగ్గారెడ్డి ఆరోపించారు. ఇదే కోవలో ఇంకో ఇద్దరు సిఐలు ఉన్నారన్నారు. సిఐ శివకుమార్ హోంగార్డును సస్పెండ్ చేసేంతవరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని పోలింగ్ ఆపివేస్తానంటూ ఒక్కసారిగా పోలింగ్ బూత్ వైపు దూసుకుపోయారు. డిఎస్పీ సర్దిచెప్పడంతో జగ్గారెడ్డి అక్కడి నుంచి వెళ్లిపోయారు. యదావిధిగా పోలింగ్ కొనసాగింది.

## 65.18 శాతం పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. వీరిలో 26,786 మంది పురుషులు, 25,936 మంది మహిళలు, ఇతరులు 4 మంది ఉన్నారు. 30 వార్డులు, 86 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఎన్నికల్లో 5గంటల వరకు భూపాలపల్లి మున్సిపాలిటీలో 65.18 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. 52,726 మంది ఓటర్లకు గాను 34,367 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 17,249 మంది పురుషులు, 17115 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రశాంత వాతావరణంలో చెదురు ముదురు సంఘటనలు మినాహిస్తే ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. 13న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

## పల్లె ప్రకృతివనం అందంగా తీర్చిదిద్దుతా

సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్

ప్రజాపక్షం/కొడకండ్ల: మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనంను పచ్చటి చెట్లు, పూల మొక్కలతో అందంగా తీర్చిదిద్దుతామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ అన్నారు. బుధవారం గ్రామ పంచాయితి కార్యదర్శితో కలిసి పల్లె ప్రగతి వనంను ఆమె సందర్శించారు. మొక్కల పెంపకంను, నీటి సౌకర్యం మెరుగుపర్చేందుకు ప్రత్యేక పైప్‌లైన్ పనులను, ప్రజలు సేద తీరేందుకు వచ్చినపుడు కావాల్సిన కనీస సౌకర్యాలను స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సహకారంతో మెరుగుపరుస్తామని, ఇంకా కావాల్సిన పూల మొక్కలను నాటిస్తామని, ఇక్కడ ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా పరిసరాల చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ప్రజలు పల్లె ప్రకృతివనంను సద్వినియోగం చేసుకోవాలని, డస్ట్ బిన్స్ ఏర్పాటుచేస్తామని, వనం పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు అందె అరుణ కుమార్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.



# బుక్ చేస్తేనే యూరియా..? ప్రభుత్వం తెచ్చిన యాప్‌తో రైతన్న ఆగం...

**ప్రజాపక్షం/ములుగు:** పంటలకు ప్రధాన పోషకాలలో యూరియా ముఖ్యమైనది యూరియా బస్తా లేనిది పంటలు పండే పరిస్థితి లేదు. కానీ అలాంటి యూరియా బస్తా దొరకాలంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్‌తో అన్నదాతల పరిస్థితి అయోమయంగా మారింది. అసలు యాప్ అంటే ఎమిటో కూడా తెలియని పరిస్థితిలో అన్నదాతలు అయోమయంలో పడుతున్నారు. షాపుల్లో దొరకని యూరియా కోసం యాప్ ఎమిటని ప్రశ్నిస్తున్నారు. అసలే మొబైల్ లేని పేద రైతుల పరిస్థితి కడు ధీనంగా మారుతోంది. ఓటిపి కోసం ఎఈవో చుట్టు ప్రదక్షణలు చేస్తున్నారు. పంటకు సరైన సమయానికి వేయాల్సిన యూరియా బస్తాలు ఆలస్యం అవడంతో పంట దిగుబడులపై ప్రభావం చూపే అవకాశం ఉందని గగ్గోలు పెడుతున్నారు. వేసిన పంటలకు తెచ్చిన అప్పులతో అయోమయంలో పడుతున్న రైతన్న ఇప్పుడు యూరియా బస్తాల యాప్ రావడంతో మాకు ఆత్మ హత్యే శరణ్యం అంటున్న పరిస్థితి నెలకొంటుంది.




**ఒక్కసారి బుక్ చేస్తే మరల ఆగల్సాందే....**

వరి పంట, ఇతర పంటలకు విస్తీర్ణాన్ని బట్టి యూరియా బస్తాలను యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. వరికి ఎకరాకు 1 బస్తా, మొక్కజొన్నకు 2 చొప్పున బస్తాలు కేటాయిస్తున్నారు. మరల కావాలంటే ఒక ఎకరంలోపు ఉన్న రైతులకు మాత్రం మొత్తంగా 2 బస్తాలు మాత్రమే కేటాయిస్తుండడంతో అది సరిపోదని రైతులు అంటున్నారు. యూరియా ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం పాలన చేస్తుందని రైతులు ప్రశ్నిస్తున్నారు.

**దయనీయంగా మారిన కౌలు రైతుల పరిస్థితి....**

భూమి లేకి కౌలుకు భూమి తీసుకొని పంటలు పండించుకునే రైతులు పరిస్థితి మాత్రం కడు ధీనంగా మారింది. వారు కౌలు చేస్తున్న భూ యజమానుల నుండి ఓటిపిలు అడిగి ఎందుకు అని ప్రశ్నిస్తూ ఓటిపి చేప్తే వారి అకౌంట్‌ల నుండి డబ్బులు పోతాయమే భయంతో ఫోన్ ఎత్తడం లేదని కౌలు రైతులు వాపోతున్నారు. ఇకా భవిష్యత్తులో వ్యవసాయం చేయాలంటే కష్టమేనని బాధపడుతున్నారు.

**ఆన్‌లైన్ చేసిన బస్తాలు రావడం లేదు....**

**సిపిఎం సీనియర్ నాయకులు బొమ్మెడ సాంబయ్య**

యూరియా బస్తాల కోసం ఆన్‌లైన్ చేసుకుంటే ములుగు జిల్లా కేంద్రానికి వెళ్ళాలని అధికారులు చెప్పారు. అక్కడికి వెళ్ళిన కూడా యూరియా బస్తా దొరకలేదు. రైతులు వ్యవసాయం చేయద్దనే ఉద్దేశ్యంతోనే యూరియా కోసం యాప్‌లు తీసుకొచ్చి రైతులను ప్రభుత్వం ఆత్మహత్యలు చేసుకునేలా చేస్తుంది. ఇప్పటికైనా సరిపడా యూరియా రైతులకు అందించాలి.

## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

### 85.21 పోలింగ్ నమోదు

**ప్రజాపక్షం/ వరంగల్:** నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటి పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నర్సంపేట మున్సిపాలిటి పరిధిలో 30 వార్డులలో మొత్తం 40968 ఓట్లు ఉండగా మహిళలు 18268, పురుషులు 16638, ఇతరులు 2 మొత్తం 34908 ఓట్లు పోలయ్యాయి. 85.21 శాతం పోలింగ్ నమోదు అయినట్లు, వర్ధన్నపేటలో 12 వార్డులకు గాను మొత్తం 10526 మంది ఓటర్లకు మహిళలు 4693, పురుషులు 4383 మొత్తం 9077 ఓట్లు పోలుకాగా 86.23 శాతం పోలింగ్ నమోదు అయింది. వరంగల్‌లో రెండు మున్సిపాలిటిలు కలిపి 85.42 శాతం మున్సిపాలిటి ఎన్నికల్లో పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలు తెలిపారు.

## బచ్చన్నపేట పిహెచ్‌సిలో మొరాయించిన థైరాయిడ్ పరీక్ష యంత్రం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో థైరాయిడ్ పరీక్ష యంత్రం పనిచేయకపోవడంతో పేద రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గత కొన్ని రోజులుగా యంత్రం మరమ్మత్తుకు గురికావడంతో పరీక్షల కోసం వస్తున్న సామాన్యులు ప్రైవేట్ ల్యాబ్‌లనుఆశ్రయించలేక ఇక్కడ పరీక్షలు జరుగక వెను తిరుగుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం విషయం తెలుసుకున్న మండలంలోని కొన్నె గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ సోమవారం ఆసుపత్రిని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. యంత్రం పనితీరుపై అక్కడి సిబ్బందిని ప్రశ్నించగా మిషన్ పని చేయక పోవడంతో అసహనం వ్యక్తం చేశారు. దూర ప్రాంతాల నుంచి రూపాయి ఖర్చు లేకుండా పరీక్షలు చేయించుకుందామని వచ్చే నిరుపేదలకు ఈ పరిస్థితి శాపంగా మారిందని ఆమె ఆవేధన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తక్షణమే థైరాయిడ్ యంత్రాన్ని బాగు చేయించాలని లేదా కొత్తది ఏర్పాటుచేసి రోగుల కష్టాలను తీర్చాలని ఆమె డిమాండ్ చేశారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బుధవారం ఎన్నికలు జరుగుతుండడంతో, వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో ఎన్నికలు జరుగుతున్న రెండు పోలింగ్ కేంద్రాలతో పాటు ఘన్పూర్ మున్సిపల్ సంబంధించి రెండు పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించడంతో పాటు, ఎన్నికలను సజావుగా జరిగేందుకు పోలీస్ బందోబస్తు ఎర్పాట్లపై పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో సంబంధిత పోలింగ్ స్టేషన్ ఇంచార్జ్ అయిన పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ కమిషనర్ వెంట ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా, ఎసిపిలు నర్సయ్య, భీం శర్మతో పాటు ఇన్స్ స్పెక్టర్లు, ఎస్ఐలు వున్నారు.

**హరిత పోలింగ్ కేంద్రాన్నిసందర్శించిన సిపి**

మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన హరిత పోలింగ్ కేంద్రాన్ని, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు. హరిత పోలింగ్ కేంద్రాన్ని అలంకరించిన తీరును పరిశీలించిన పోలీస్ కమిషనర్ ఆనందం వ్యక్తం చేస్తూ, పెండ్లి పందిరి మాదిరిగా అలంకరించినట్లుగా వుందని.. తెలిపి హరిత పోలింగ్ కేంద్రం వద్ద ఇతర పోలీస్ అధికారులతో కలసి ఫోటో దిగారు.



# వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై నిశిత పర్యవేక్షణ

**ప్రజాపక్షం/వరంగల్:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఎర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుంచి జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట పట్టణాల్లో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేటలలో ఎర్పాటు చేసిన మొత్తం 80 పోలింగ్ కేంద్రాల కార్యకలాపాలను, పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం కూడా నేరుగా వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండేలా సాంకేతిక సదుపాయాలను సమర్థవంతంగా వినియోగిస్తున్నామని వెల్లడించారు. ఎన్నికలు




ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు భద్రతా ఎర్పాట్లు, మౌలిక వసతులు, సిబ్బంది నియామకం తదితర అంశాల్లో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సిఈఓ రామ్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ పోలింగ్ స్టేషన్‌లను సందర్శించిన జనరల్ అబ్జర్వర్

**ప్రజాపక్షం/నర్సంపేట:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జనరల్ అబ్జర్వర్ కే.శివ కుమార్ నాయుడు నర్సంపేటలో ఎర్పాటు చేసిన పర్యావరణహిత మోడల్ పోలింగ్ స్టేషన్, గ్రీన్ పోలింగ్ స్టేషన్‌లను బుధవారం సందర్శించారు. ఎన్నికల ఎర్పాట్లు, సౌకర్యాలు, పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఓటర్లకు అందిస్తున్న సౌకర్యాలు, పారదర్శకత, భద్రతా చర్యలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. గ్రీన్ పోలింగ్ స్టేషన్‌లో చేపట్టిన పర్యావరణహిత చర్యలు, పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలను అభినందించారు. మోడల్ పోలింగ్ స్టేషన్‌లో ఎర్పాటు చేసిన మౌలిక వసతులు, ప్రత్యేక ఎర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జీఎం ఇండస్ట్రియల్ నర్సింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో ఎస్‌పి ఆకస్మిక తనిఖీలు



**ప్రజాపక్షం/ములుగు :** మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ములుగు జిల్లా ఎస్‌పి కేకాన్ సుధీర్ రామ్‌నాథ్ ములుగు మున్సిపాలిటీలో గల పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ములుగు పట్టణంలోని జడ్పిహెచ్‌ఎస్ పాఠశాల, బండారుపల్లి, జీవంతరావుపల్లి ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్‌పి భద్రతా ఎర్పాట్లు, సిసి కెమెరాల అమరిక, పోలీస్ బందోబస్తు, ఓటర్ల రాకపోకల నియంత్రణ తదితర అంశాలను సమీక్షించారు. స్థానిక పోలీస్ అధికారులకు ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని స్థాయిల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద చట్ట విరుద్ధ కార్యకలాపాలు డబ్బుల లేదా మద్యం పంపిణీ వంటి చర్యలపై కఠిన నిఘా పెంచాలని, ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/నెక్కొండ:**కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు, కార్మిక చట్టాల నిర్వీర్యత, పెరుగుతున్న ధరలు నిరుద్యోగానికి వ్యతిరేకంగా నేడు జరగనున్న సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గం సమరభేరిగా జయప్రదం చేయాలని ఎఐటియూసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి కృష్ణమీనన్‌కు సమ్మె నోటీసు అందజేశారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టే విధానాల వలన కార్మికుడు, రైతు, పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన విమర్శించారు. కార్మిక హక్కులపై సాగుతున్న దాడులకు సమ్మె రూపంలో గట్టి సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు తోట వెంకన్న, మనుబోతుల యాకాంబరం, తోట రవి, కూస వెంకన్న, తోట మహేందర్, కొమ్ముల చిన్నారి, ఉసిల్ల నర్సయ్య, దాసరి సురేందర్, గోసుల భద్రయ్య, తోట దుర్గయ్య, సంతోష్, మనుబోతుల శ్రీను, సదిరం స్వామి, అందే స్వామి, నరేష్, ఎదరబోయిన అశోక్, తదితరులు పాల్గొన్నారు. ఎఐటియూసి సిపిఐ అనుబంధ సంఘాల పిలుపును కార్మికులు, ప్రజా సంఘాలు స్వీకరించి ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెను సంపూర్ణంగా విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఖాతాదారులు కెవైసి చేయించుకోవాలి



**ప్రజాపక్షం/రాయపర్తి:**ఖాతాదారులు బ్యాంకుల్లో కేవైసి చేయించుకుంటేనే ఖాతా అప్‌డేట్ అయి ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలు, సంక్షేమ పథకాలు ఖాతాలో జమ అవుతాయని ఎస్‌బిఐ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీలత అన్నారు. బుధవారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో వర్ధన్నపేట సిఎఫ్ఎల్ సెంటర్ ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ వీక్(ఎఫ్ఎల్‌డబ్ల్యూ) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీలత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కేవైసిని అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. కేవైసి పూర్తయితే ఖాతా యాక్టివ్‌గా ఉండి ప్రభుత్వ సబ్సిడీలు, వివిధ సంక్షేమ పథకాలు లబ్ది నేరుగా ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. అనంతరం వర్ధన్నపేట సిఎఫ్ఎల్ కౌన్సిలర్ ఐత కమలాకర్ మాట్లాడుతూ కేవైసి అప్‌డేట్‌తో పాటు అవసరమైన లింకులను ఓపెన్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలని, ఎవరు కూడా మనీ మ్యూల్ బారిన ఉండాలని కూడా సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి శ్రీలక్ష్మి , గ్రామ ఉపసర్పంచ్ తోట సోమ నరసయ్య, గ్రామ వార్డు సభ్యులు గ్రామస్తులు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి



## ఇన్ స్ఫైర్ జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

**ప్రజాపక్షం/హసన్ పర్తి:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కేవలం చదువే కాకుండా క్రమశిక్షణ, సమయపాలన, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని విద్యార్థులు లక్ష్య సాధన దిశగా నిరంతరం కృషి చేస్తూ ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తే తప్పకుండా విజయం సాధించగలరని ఇన్ స్ఫైర్ కళాశాల చైర్మన్ తీగల భరత్ గౌడ్ అన్నారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం చింతగట్టు క్యాంపు పరిధిలో ఎం టి ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాలులో బుధవారం ఇన్ స్ఫైర్ జూనియర్ కళాశాల 2025–2026 అకాడమిక్ ఇయర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ తీగల భరత్ గౌడ్ హాజరై ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుంకరి శ్రీరాంరెడ్డి మాట్లాడుతూ మా కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పోటీ పరీక్షలకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నామని, విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యంగా కళాశాల యజమాన్యం నిరంతర కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు తీగల రాజకుమార్, కోటిచింతల మమత కుమారి, లాడే శివ పాల్గొని విద్యార్థులకు భవిష్యత్తు విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. వీడ్కోలు సమావేశం సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమం చివరలో కళాశాల యాజమాన్యం విద్యార్థులను సన్మానించి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేసింది.

# ఇవి శ్రీనివాసరావుకు మంత్రి సీతక్క సన్మానం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావును మంత్రి సీతక్క సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఈవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు ములుగు మునిసిపల్ ఎన్నికల కోఆర్డినేటర్గా బాధ్యతలు నిర్వహించిన తనకు మంత్రి ధనసరి సీతక్క, డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సన్మానించడం ఎంతో గౌరవంగా, ఆనందంగా భావిస్తున్నానని అన్నారు. పార్టీ తనపై ఉంచిన విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటూ, ములుగు మునిసిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ సమన్వయం, కృషి, కట్టుబాటుతో ఘనవిజయం సాధిస్తుందని నమ్మకంతో ముందుకు సాగుతామన్నారు.

# విద్యార్థులు నిరాశ నిస్పృహలకు గురికావొద్దు

**ప్రజాపక్షం/వేలేరు:** విద్యార్థులు మానసికరుగ్మతలకు గురికాకుండా భవిష్యత్ ప్రణాళికలను రూపొందించుకొని జీవితంలో స్థిరపడే మార్గాన్ని అన్వేశించాలని సైకియాట్రిస్ట్ డా,ప్రహసిత్ అన్నారు.బుధవారం వేలేరు మండలంలోని గొల్లకిష్టంపల్లిలోని కస్తూర్బాగాంధి పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ స్రవంతి,మండలకేంద్రంలోని గురకులకళాశాల ప్రిన్సిపల్ అజయ్కుమార్ ఆద్వర్యంలో విద్యార్థులకు మానసిక ఒత్తిడిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసంధర్భంగా డా,ప్రహసిత్ మాట్లాడుతూ రాబోయే పరీక్షలలో విద్యార్థుల ఎక్కువగా మానసిక ఒత్తిడికి గురికావొద్దని పరీక్షలలో ఫేయిల్ అవుతామనే ఆలోచనా రాకుండా జాగ్రత్తో చదివి ఉత్తీర్ణులు కావాలని,ఒకవేల అనుత్తీర్ణులైనామని నిరాశనిస్పృహలకు గురికావొద్దని సూచించారు.ఇలాంటి ఆలోచనలు తలెత్తే అవకాశం ఉంటే 14416 టెలిమానస్కి కాల్ చేసి మీయొక్కసమస్యను పరిష్కరించుకోవచ్చునని తెలిపారు.కార్యక్రమంలో డా,నవీన్ కుమార్,స్పెషల్ఆఫీసర్ స్రవంతి,హెచ్ఇఒ వెంకటేశ్వర్లు,హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్,సోషల్వర్కర్ నరేష్,ఆశాకార్యకర్తలు పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు పిడిఎస్యు మద్దతు

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కాకతీయ యూనివర్సిటీ లో ఉమ్మడి వరంగల్ జిల్లా పీ డీ ఎస్ యూ కార్యవర్గం సమావేశం జరిగింది. ఈనెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిడిఎస్యు మద్దతు తెలియజేసింది.ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్నదని, మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం 2025, వీబీజీఆర్ఎమ్జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసీలో 100శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతించడం లాంటి ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని మొదలగు డిమాండ్లతో కేంద్ర కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఈ నెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా సమ్మెలో పిడిఎస్యు కూడా పాల్గొంటుందని సమ్మెలో విద్యార్థులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు వంగేటి మోహన్, సుభాష్ చంద్రబోస్, యూనివర్సిటీ నాయకులు రాజేష్,రాంబాబు, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# శివ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**మండలకేంద లోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆకయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బుధవారం మండలకేంద్రంలోని శ్రీశ్రీశ్రీ శివపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వబ్రహ్మణ పంచవృత్తుల సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సందర్భంగా కమిటీని పునర్వ్యవస్థీకరణలో భాగంగా వివిధ పదవుల్లో నూతన వ్యక్తులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక చైర్మెన్గా పోలోజు వెంకటేశ్వరాచార్యులు,అధ్యక్షునిగా ఆరెందుల సత్యనారాయణ ఆచార్యులు,గౌరవ అధ్యక్షుడు దశరథం చారి,ఆరెందుల అంకన్న చారి,ఉపాధ్యక్షుడు పూసాల నాగేవ్వర్ చారి,రాగి ప్రభాకర్ చారి,ప్రధాన కార్యదర్శి చీర్లవంచ రమేష్ చారి,సహాయ కార్యదర్శి కొత్తవడ్ల ఆనంద్ చారి,కోశాధికారి పూసాల వెంకటేశ్వర్లు చారి,సలహాదారుగా కొత్తవడ్ల రామన్న చారి,కార్యవర్గ సభ్యులుగా రంగు మహేష్ చారి,వంగల కృష్ణ ప్రసాద్ చారి,రంగురాజు చారి,ఆరెందుల సందీప్ చారి,ఆరెందుల ప్రసాద్ చారి,మడిపోజు శివ చారి ఎన్నికయ్యారు.

**గ్రామశాఖ కమిటీ ఎన్నిక**

అధ్యక్షునిగా చీర్లవంచ చంద్రశేఖర్ చారి, గౌరవ అధ్యక్షుడు కొత్తవడ్ల రామన్న చారి, ఆరెందుల ప్రసాద్ చారి, ఉపాధ్యక్షుడు మడిపోజు బ్రహ్మం చారి,ఆరెందుల రమేష్ చారి, బోనాల బాపు చారి, ప్రధాన కార్యదర్శి పూసాల లక్ష్మినారాయణ చారి, సహాయ కార్యదర్శి పోలోజు రమేష్ చారి, కోశాధికారి మంగల ప్రసాద్ చారి,కార్యవర్గ సభ్యులుగా పోలోజు శ్రావన్ కుమార్ చారి,ఆరెందుల శ్రీనావాస్ చారి,సుధాకర్ చారి,మనోహర్ చారి, సుదర్శన్ చారి,నాగరాజు చారి, మధుకర్ చారి, ప్రవీణ్ చారి, అభిలా చారి, సత్యనారాయణచారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సంఘం సభ్యులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపుతూ ఆలయ, సంఘం అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# స్వయం పాలన దినోత్సవంతో నాయకత్వ లక్షణాలు



**ప్రజాపక్షం/దామెర :** స్వయం పరిపాలన దినోత్సవం వంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెరగడంతోపాటు పనిపట్ల శ్రద్ధ కలుగుతుందని దామెర మండలం ఊరుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వై. సత్యనారాయణ అన్నారు. బుధవారం దామెర మండలం ఊరుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఉపాధ్యాయుల కృషి పట్టుదల ఆయా పాఠ్యాంశాలపై పట్టు సాధించేందుకు ఏ విధంగా కృషి చేయాలో విద్యార్థులకు ఈ ఒక్క రోజు అనుభవం నేర్పుతున్నారు. భవిష్యత్తులో వివిధ రంగాల్లో రాణించేందుకు విద్యార్థులకు ఈ విధమైన అనుభవాలు చక్కగా ఉపయోగపడతాయన్నారు. భవిష్యత్తులో ఏ రంగంలో రాణించాలన్నప్పటికీ విద్యార్థుల ఫౌండేషన్ సక్రమంగా ఉండాలని, ఆయా పాఠ్యాంశాలపై పటిష్టమైన అవగాహన పెంపొందించుకున్నప్పుడే అది సాధ్యమవుతుందని చెప్పారు. విద్యార్థుల ఉన్నతి కోసం ఉపాధ్యాయులు ఏ విధంగా సంవత్సరమంతా కష్టపడతారో విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం లో పదో తరగతి విద్యార్థిని సహస్ర జిల్లా విద్యాశాఖ అధికారిగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నాగవైష్ణవి, మండల విద్యాశాఖ అధికారిగా హేమ చందు వ్యవహరించారు. సబ్జెక్టుల వారిగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి చక్కని ప్రతిభ కనబరుశారు. ఈ సందర్భంగా ఆయా పాఠ్యాంశాల్లో మెరుగైన ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం డాక్టర్ ఆర్. గణపతి, విజయప్రభ, అనిత కుమారి, డాక్టర్ వి జగన్, వసుంధర దేవి, స్వరూప రాణి, ఏ. రాజేంద్రప్రసాద్, వంగేటి లక్ష్మీ నారాయణ, సి ఆర్ పి. జి. నరేష్, శ్రీనివాస్ సురేందర్, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# రామప్ప కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ పార్టీ వేడుకలు



**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** హన్మకొండలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ వేదికగా రుక్సత్ పేరుతో రామప్ప జూనియర్ కాలేజ్ మొదటి సంవత్సరం విద్యార్థులు రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఘనంగా ఫేర్వెల్ వేడుకలను నిర్వహించడం జరిగిందని కళాశాల డైరెక్టర్ ఐలీ కర్ణాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల శ్రేయోభిలాషి, మార్గదర్శకురాలు తేజస్వి సరస్వతి మాత చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే విశిష్ట అతిథిగా రెండు తెలుగు రాష్ట్రాలలో తన కాంపిటేటివ్ క్లాసులు బోధిస్తూ లక్షల మంది విద్యార్థుల అభిమానాన్ని చూరగొన్న జీకే మధు హాజరై ఇటీవల ఆర్మీ ర్యాలీలో కాలేజీ నుండి శిక్షణ పొంది జాబ్ సాధించిన 21 మంది విద్యార్థులను శాలువాతో సత్కరించగా కాలేజ్ ఫాకల్టీ మెమంటో అందించి వారికి మరిచిపోలేని జ్ఞాపకాన్ని అందించడం జరిగింది.తదనంతరం జనవరి 26వ తేదీన ఢిల్లీలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మన వరంగల్ డిస్ట్రిక్ట్ నుండి ఎంపికైన ఆరుగురిలో ముగ్గురు విద్యార్థినీ విద్యార్థులు కూడా రామప్ప విద్యార్థులు కావడం అరుదైన ఘనతగా చెబుతూ భావితరాల విద్యార్థులకి ప్రేరణ కలిగించే విధంగా ఆ ముగ్గురు విద్యార్థులు శ్లేష అప్మిత వర్మ, ప్రవీణ్ మరియు కొత్తగొండ ప్రమోద్లను కాలేజ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. కళాశాల డైరెక్టర్ ఐలి కర్ణాకర్ మాట్లాడుతూ 70 మంది విద్యార్థులతో మొదలుపెట్టిన కాలేజ్ అనతి కాలంలోనే దాదాపు 1000 మందికి పైగా విద్యార్థులకు వివిధ కోర్సులు ఇంటర్ ప్లస్ డిఫెన్స్,ఇంటర్ ప్లస్ టెక్ బి, ఇంటర్ ప్లస్ కాంపిటీటివ్, ఇంటర్ ప్లస్ గవర్నమెంట్ జాబ్స్,ఇంటర్ ప్లస్ ఐఐటి/నీట్ అందిస్తూ ఉద్యోగులుగా తీర్చి దిద్దడంలో ఎంతో, క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర కృషి దాగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చేసిన పలు నృత్యాలు స్కిప్టులు ఆట, పాటలు విద్యార్థుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపాయి. కార్యక్రమానికి డైరెక్టర్ ఐలి కర్ణాకర్, విశిష్ట అతిథి జీకే మధు, అర్థమెటిక్ ఫేమ్ రోహిత్, గౌరవ అతిథి ఐలి తేజస్వి, అకాడమిక్ డీన్ వినోద్, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, ఫిజికల్ డైరెక్టర్ కమల్, జోనల్ మేనేజర్ పూర్ణచందర్ తో పాటు అధ్యాపక బృందం నుండి రవికుమార్ ,విజయ్, మధు ,దలైలామా ,పూర్ణచందర్ సంతోష్ ,గణేష్ ,చిరంజీవి, రాజు, సుధీర్,మనోహర్, సతీష్,వెంకటరమణ ,శ్యాంసుందర్,గీత ,సంగీత,నాన్ టీచింగ్ స్టాఫ్, వెయ్యి మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టిఎంపిఎస్ అధ్యక్షుడు



**ప్రజాపక్షం/రాయపర్తి:**రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన తెలంగాణ కార్మిక సమైఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల వెంకటసాయిలు కూతురు శ్రావణి డేవిడ్ల వివాహ వేడుకల్లో బుధవారం తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గారే వెంకటేష్ మాదిగ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐత సాయిలు, గారే శ్రీనివాస్, ఆకులపల్లి రవి, గారే సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ ఆలయంలో మహారుద్రయాగం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్దిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో మహా శివరాత్రిని పురస్కరించుకొని ఐదు రోజుల పాటు నిర్వహించబడే మహా రుద్రయాగం వరంగల్ ప్రముఖ న్యాయవాది చంద్రపాటి చిదంబరనాథ్ శర్మ దంపతులు ఆధ్వర్యంలో బుధవారం అత్యంత వైభవోపేతంగా ప్రారంభించబడింది. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో తెలంగాణ రాష్ట్ర జ్యువెల్లరీ వెరిఫికేషన్ అధికారి, బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయ కార్యనిర్వహణాధికారి పట్టా అంజనీ దేవీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందించిన ఆలయ ప్రధాన అర్చకులు శేషు అయ్య సుందరం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు కూచన హరినాథ్, సంపత్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# దొంగల చాకచక్యమా.. పోలీసు అధికారుల నిర్లక్ష్యమా?

-దొంగలు ఎవరో దొరికింది లేదు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** దొంగల చాకచక్యమా పోలీసు అధికారుల నిర్లక్ష్యమా దొంగతనం కేసులో దొంగలెవరో ఇంతవరకు దొరికింది లేదు. ఇక వివరాలలోకి వెళితే మండలంలోని పిల్లుట్ల గ్రామంలో గత సంవత్సరం అక్టోబర్ నెల 10 న పిల్లుట్ల గ్రామానికి చెందిన రిటైర్డ్ వీఆర్ఓ గంగుల కృష్ణారెడ్డి ఇంట్లోకి రాత్రి సమయంలో ఇంటి కమాన్ పొయ్యిలో నుంచి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ఇంట్లో దాచిన మూడు తులాల బంగారంతో రూ. 60 వేల నగదును ఎత్తుకెళ్లారు. ఇంట్లో ఇద్దరే వృద్ధ దంపతులు ఉంటుండడంతో అదునుగా భావించిన దొంగలు పక్కా ప్రణాళికతో దొంగతనం చేశారని విషయాన్ని గ్రామస్థులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. దొంగతనం జరిగిన సమాచారాన్ని అందుకొని శివ్వంపేట ఎస్సై మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీసులతో పాటు మెదక్ నుంచి క్లూస్ టీం బృంధం పిల్లుట్ల గ్రామానికి చేరుకొని ఆధారాలతో పాటు బీరువాపై ఇతర వస్తువులపై ఉన్న దొంగల వేలిముద్రలను సేకరించారు. అయినా నాలుగు నెలలు గడిచినప్పటికి కూడా ఇంతవరకు దొంగలు దొరికిన ఆనవాళ్లు మాత్రం లేవని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.



నాలుగు నెలలు గడిచిన దొంగలు దొరకడం లేదంటే ఇది నిందుతుల చాకచక్యమా పోలీసుల నిర్లక్ష్యమా అని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అక్టోబర్ నెలలో గంగుల కిష్టారెడ్డి ఇంట్లో దొంగలు పడి బంగారంతో పాటు నగదు దోచుకెళ్లిన ఘటన మరువకముందే గ్రామానికి చెందిన యశ్వంతరావుపేట భూషమ్మ ఇంట్లో, వెంకట్‌రావుపే లచ్చయ్య ఇంట్లో కూడా దొంగలు పడి నగదును ఎత్తుకెళ్లిన ఘటనలు చోటుచేసుకున్నట్టు గ్రామస్థులు తెలిపారు. నిందుతులను గుర్తించి తమకు పోలీసులు తగిన న్యాయం చేయాలని వృద్ధ దంపతులు కృష్ణారెడ్డి అనసూయ విజ్ఞప్తి చేశారు. ఇదే విషయమై ఎస్సై మధుకర్‌రెడ్డిని వివరణ కోరగా పిల్లుట్ల దొంగతనం కేసులో సమగ్ర విచారణ చేపట్టామని, నిందుతులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే రోహిత్ రావు



**ప్రజాపక్షం/పాపన్నపేట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దర్శించుకున్నారు. బుధవారం ఆయన ఆలయ క్షేత్రానికి చేరుకోగానే రాజగోపురం నుండి పూజారులు శంకర్ శర్మ, రాజశేఖర్ శర్మ, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో నియోజకవర్గ ప్రజలు చల్లగుండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు తెలిపారు. ఆలయ సిబ్బంది ఎమ్మెల్యేకు శాలువా కప్పి తీర్థ ప్రసాదాలు అందజేశారు. నాగ్సన్‌పల్లి ఉప సర్పంచ్ సిరాజ్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## పోలింగ్ కేంద్రం సందర్శన

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** సదాశివపేట పట్టణంలోని రవీంద్ర మోడల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్ బుదవారం సందర్శించారు. పోలింగ్ ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. పోలింగ్ నిర్వహణకు సంబందించి చేపట్టిన ఏర్పాట్లు సౌకర్యాలు భద్రతా చర్యలు తదితరాలను పరిశీలించారు. ఈ సందర్బంగా పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓటరు హెల్ప్ డెస్క్ ఓటర్ జాబితాలు, పోలింగ్ బూత్‌ల అమరిక ఓటింగ్ కంపార్మెంట్ ,తాగునీరు. విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పోలింగ్ సిబ్బందిని ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా విధులు ,నిర్వహించాలన్నారు. ప్రతి ఓటరు స్వేచ్ఛగా నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.

## దుబ్బాకలో 85.05 శాతం పోలింగ్ నమోదు

**ప్రజాపక్షం/దుబ్బాక :** దుబ్బాక మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ బుధవారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. సాయంత్రం 5గంటల లోపు క్యూలో ఉన్నవారికీ ఓటు వేసే అవకాశం కల్పించారు. ఉదయం 7గంటల మొదలైన పోలింగ్ సాయంత్రం 5 గంటలతో ముగిసింది. దుబ్బాకలో 20 వార్డులో 41 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 85.05 శాతం పోలింగ్ నమోదు అయిన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ హైమవతి సందర్శించి, పోలింగ్ తీరును పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోస్తు ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలకు సంబంధించిన ఓట్లు ఈ నెల



13 న లచ్చపేట మోడల్ స్కూల్‌లో లెక్కించనున్నారు. దుబ్బాక 20 వార్డులో 10224 మంది పురుషులు, 11117 మంది మహిళా ఓట్లు ఉండగా, 8736 మంది పురుషులు, 9414 మంది మహిళాలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న నీలం మధు



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఓటు హక్కు వినియోగించుకున్న నీలం మధు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుదవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నీలం మధు ముదిరాజ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాలుగో వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన సతీమణి నీలం కవిత ,తన కూతుర్లు సిందూజ, కీర్తి తో కలసి ఓటు వేశారు. అనంతరం ఆయన మీడియతో మాట్లాడుతూ స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు స్వచ్ఛదంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే తగిన ఆయుధమని ప్రతి ఒక్కరు ఓటు వేసి తమ ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## గులాబీ జెండా ఎగరడం ఖాయం: ఎమ్మెల్యే చింతా




**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల సందర్బంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్బంగా సదాశివపేట పట్టణంలోని 10వ వార్డు భాష్యం స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ కు చేరుకుని ఓటు వేశారు. ఓటు హక్కు వినియోగించిన అనంతరం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ సదాశివపేట మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల తీర్పుతో బిఆర్ఎస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకొంది. సదాశివపేట గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో జరిగిన రోడ్లు ,డ్రైనేజ్ ,తాగునీరు, మౌళిక వసతుల అభివృద్ధి ఈ రోజు కూడా ప్రజల మనసుల్లో నిలిచిపోయింది. అందుకే మరోసారి బిఆర్ఎస్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. సదాశివ పేటతో పాటు సంగారెడ్డి పట్టణ ప్రజలకు ఒక్కటే విజ్ఞప్తి ,బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు అవగాహనతో ఓటు వేసి అభివృద్ధి కోరే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు.

## "విజయం మాదే " అంటూ బిఆర్ఎస్ ముందస్తు సందడి



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** ఇస్నాపూర్ మున్సిపల కో ఆర్డినేటర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితర ముఖ్య బిఆర్ఎస్ నాయకులు జరిగిన బేటీలో ఎన్నికల్లో విజయం మాదే అనే పదం మీద గస్కంపు నిర్ణయం తీసుకున్నారు. పార్టీ శ్రేణులందరూ అభ్యర్థులకు స్వీయ సహకారంతో బాద్యత తీసుకుని ఓటు బ్యాంక్ ను మరింత బలపరిచే లక్ష్యంతో నడుస్తోన్న ప్రకారం బిఆర్ఎస్ ప్లెక్సిలు విడుదలయాయి. కేంద్రీకృత సమావేశాలతో విజయం మాదే నినాదాన్ని ఉచ్చస్థాయిలో నడిపిస్తున్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై నేడు సార్వత్రిక సమ్మె




**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** కార్మిక వ్యతిరేక విధానాలపై నేడు తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా అద్యక్షులు ఎంఏ రెహమాన్ జిల్లా కార్యదర్శి బి. వెంకట రాజ్యం సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా వీరు మాట్లాడుతూ కేంద్ర ,బిజేపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని, యజమానులకు విపరీత లాభాలు తీసుకొస్తాయన్నారు. స్వాతంత్ర్యం ముందు నుంచి పోరాడి సాదించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసిన మోడీ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు లబ్ధి చేకూరుస్తోందన్నారు. ఇంత వరకు అమలవుతున్న కనీస వేతనాల చట్టం పిఎఫ్ ఐఎస్ ఐ బోనస్ సంఘం పెట్టుకునే హక్కు లేకుండా చేశారని తెలిపారు. ఈ 11 ఏళ్ల కాలంలో పారిశ్రామక వేత్తలకు లక్షల కోట్ల రూపాయలు దోచిపెట్టారని దుయ్యబట్టారు. భూములు , గనులను , అంబానీ ఆదానీలకు కట్టబెడుతున్నారన్నారు. అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు సమగ్ర చట్టం లేదని గ్రామీణ ప్రాంతంలో అమలు చేస్తున్న ఉపాధిహామీ చట్టాన్ని రద్దు చేసి స్కీముగా మార్చారని కేంద్రం ఇచ్చే నిధుల్లో కోత పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులు, కర్షకులు, ప్రజలు అ ధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఏఎస్ ఎంల సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్యామల, జుబేదా, ఏఐటియుసి, సంగారెడ్డి జిల్లా నాయకులు సంతోష్, కుమార్, సయోద్, సమద్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** జిల్లాలోని 11 మున్సిపాలిటీల్లో బుధవారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అక్కడక్కడ చిదురు ముదురు సంఘటనలు జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



**ప్రజాపక్షం/చేర్యాల :** చేర్యాలలో బుధవారం ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటలవరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కొనసాగింది. మున్సిపల్ పరిధిలో 13,777మంది ఓటర్లు ఉండగా అందులో 6,658మంది పురుషులు,7,119 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.13,777 మంది ఓటర్లకు గాను 11,491 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 83.41 శాతం పోలింగ్‌నమోదైయినట్లు అధికారులు తెలిపారు.

## గ్రామాభివృద్ధికి కృషి..

సర్పంచ్ ముక్కీస కవిత రత్నాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/బెజ్జంకి :** గ్రామాభివృద్ధికి పాలకవర్గం కలిసి పని చేస్తుందని సర్పంచ్ ముక్కీస కవిత రత్నాకర్ రెడ్డి అన్నారు. బుధవారం లక్ష్మీపూర్‌లోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా గ్రామంలోని పారిశుద్ధ్యం,నీటి సమస్య,రోడ్ల నిర్మాణం,వీధి దీపాలు తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అనూష,ఉప సర్పంచ్ హరీష్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్ వెంకట లక్ష్మి, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ అభ్యర్థులపై కక్ష పూరిత దాడులు

### మాజీ ఎమ్మెల్యే ఆరోపణ

**ప్రజాపక్షం/ హుస్నాబాద్ :** ప్రజాపాలనలో ప్రజాస్వామ్యంను కూని చేస్తున్నారని కక్ష పూరితంగా విపక్ష అభ్యర్థులను నిర్బంధించడం ఎక్కడ చూడలేదని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌బాబు ఆరోపించారు. బుధవారం ఆయన హుస్నాబాద్‌లో తన వ్యక్తిగత కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హుస్నాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 83 శాతం పోలింగ్ జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. పట్టణంలో ఎంతో ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నందుకు అందరికి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం పట్టణ పోలీసులు నలుదిక్కుల దారులను దిగ్బంధించి షాపులను మూయించి పట్టణంలో ప్రజాస్వామ్యంను కూని చేస్తు బిఆర్ఎస్ అభ్యర్థులను అదుపులోకి తీసుకుని దురుసుగా ప్రవర్తించి ఇబ్బందులకు గురిచేయడాన్ని మాజీ ఎమ్యెల్యే ఒడితెల సతీష్‌బాబు తీవ్రంగా ఖండించారు. సోమవారం రాత్రి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఇళ్లలో తనిఖీలు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇలాంటి దాడులకు రాబోవు ఎన్నికల్లో ప్రజలు తగు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు రాయిరెడ్డి రాజారెడ్డి, సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకట్రాంరెడ్డి, నాయక్, అన్వర్‌లు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే పిఎస్ఆర్

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలలో భా గంగా బుధవారం మధ్యాహ్నం రెండు గం టలకు మంచిర్యాల హైటెక్‌సిటిలో మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన హక్కు అని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతగా ఆలోచనతో వినియోగించుకోవాలని కోరారు.

## అడవిలోకి వెళ్లొద్దు డీఎఫ్ఓ హెచ్చరిక ..

**ప్రజాపక్షం/బోథ్ :** మహారాష్ట్ర తెలంగాణ అంతరాష్ట్ర సరిహద్దు అటవీ ప్రాంతంలో ఎలుగుబంటి దాడిలో మహారాష్ట్రకు చెందిన కొంత మంది వ్యక్తులు మృతి చెందినట్లు జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పటేల్ బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని నష్టం జరగకుండా ఉండేందుకు బోథ్ అడవి ప్రాంతంలోని మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల ప్రజలు అడవిలోకి వెళ్లవద్దని తెలిపారు.కట్టల సేకరణ,పశువుల మేతకు,అటవీ ప్రవేశ అటవీ ఉత్పత్తుల సేకరణ పనులకు వెల్ల వద్దని తెలిపారు.అత్యవసర సమయాల్లో బోథ్ ఫారెస్ట్ ఆఫీస్ ను 8500074648 సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ విభాగ అధికారి చిన్న బుసారెడ్డి,బోథ్ అటవీ పరిధి అధికారి ప్రణయ్ లు ఉన్నారు.

# మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరికి దక్కేనో..?

### అభ్యర్థుల్లో నెలకొన్న ఉత్కంఠ

### హోరాహోరీ పోరు..ఎవరిదో జోరు

**ప్రజాపక్షం/తొర్రూరు :** మున్సిపాలిటీలో గెలుపే లక్ష్యంగా రాజకీయ పార్టీలు హోరాహోరీగా ప్రచారం ముమ్మరంగా నిర్వహించాయి. తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ పార్టీల్లో హోరాహోరీ పోరు నెలకొంది. తొర్రూరు మున్సిపాలిటీలో 16 వార్డుల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, జనసేన, పార్టీలు తలపడుతున్నాయి. మెజార్టీ కౌన్సిలర్‌లను గెలిపించుకొని చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరాజేందర్‌రెడ్డిలు పట్టుదలతో ఉన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు గెలిపించుకొని మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు భరోసాతో ఉన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్ పీఠం మొదటి సారి బీఆర్ఎస్ దక్కించుకుంది. ఈ నేపథ్యంలో రెండవ సారి మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య హోరాహోరీ పోరులో మున్సిపల్ పీఠం ఎవరికి దక్కుతుందోనని, తొర్రూరు రాజకీయాల్లో ఎవరి హవా కొనసాగుతుందననే ఉత్కంఠ నెలకొంది.

**అభివృద్ధినే నమ్ముకున్న అధికార కాంగ్రెస్ పార్టీ....**

మున్సిపాలిటీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుచుకొని మున్సిపల్ కార్యాలయంపై ఈసారి ఎలాగైనా పార్టీ జెండా ఎగురవేయాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రచార అస్త్రంగా మార్చుకొని అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు. అదే సమయంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్‌ల కోసం టికెట్ విషయంలో అన్యాయం జరిగిన వారిని బుజ్జగిస్తూ భవిష్యత్ అశావాహులపై ఆశలు కల్పిస్తూ అందరి భాగస్వామ్యంతో మున్సిపల్ పీఠం దక్కుతుందన్న పట్టుదలతో ఉన్నారు.

**మరోసారి మున్సిపల్ చైర్మన్ పీఠం..**
**మాదేనంటున్న బిఆర్ఎస్:**

తొర్రూరు మున్సిపాలిటీ ఏర్పాటు అనంతరం జరిగిన తొలి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మెజార్టీ సీట్లు గెలుచుకొని చైర్మన్ పదవిని దక్కించుకుంది. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ వార్డు కౌన్సిలర్లు మరోసారి తమకు అవకాశం ఇవ్వాలంటూ ముమ్మర ప్రచారం చేపట్టారు. బిఆర్ఎస్‌తోనే తొర్రూరు అభివృద్ధి జరుగుతుందని ధృఢ సంకల్పంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తొర్రూరు మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లతో పాటు మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించుకుంటామని ధీమాతో ఉన్నారు. కేసీఆర్ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తొర్రూరును మున్సిపాలిటీ ఏర్పాటుతో పాటు వార్డుల అభివృద్ధి, కేసీఆర్ చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు ఇంటింటికి అందించిన తీరును వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు ఓటర్లకు వివరించారు. బుధవారం జరిగిన ఓటింగ్ ప్రక్రియలో ఏ పార్టీకి ఓటర్లు పట్టం కడుతారో వేచి చూడాలి.

## చెదురు మదురు ఘటనల మధ్య ముగిసిన పోలింగ్

**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట మున్సిపాలిటికి జరుగుతున్న ఎన్నికలు చెదురుముదురు ఘటనల మధ్య బుదవారం పోలింగ్ ముగిసింది. పట్టణంలో 11 వార్డుల్లో ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగగా 7వవార్డు గొల్పర్తిలో బిజెపి అభ్యర్థి ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తున్నారంటూ కాంగ్రేస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. బుదవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బాగంగా 7వ వార్డులో బిజెపి అభ్యర్థి గోపిశెట్టి అనంతలక్ష్మి ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని ఆరోపిస్తూ కాంగ్రేస్ నాయకులు వారితో వాగ్వాదానికి దిగారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ నెలకొనడంతో పోలీసులు రంగప్రవేశం చేసి అందరిని అక్కడ నుండి పంపించారు. ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కొనసాగింది. 84.77 శాతంగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. కాగా గతంతో పోలిస్తే



పోలింగ్ ఈసారి 2 శాతం తగ్గింది. సిఐ వెంకటరాజాగౌడ్ అద్వర్యంలో పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు చేపట్టారు. స్వేచ్చగా ఓటు వేస్తున్న వారిని కాంగ్రేస్ నాయకులు బెదిరిస్తున్నారని బిజెపి నాయకులు ఆరోపించారు. బ్యాలెట్ బాక్స్‌లను అధికారులు పోలీసుల బందోబస్తు మధ్య మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూంలకు తరలించారు.

## 31 వార్డు పోలింగ్ కేంద్రం సందర్శన

### ఉదయం 11 గంటల వరకు

### 30.67 శాతం పోలింగ్ నమోదు

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**ప్రజాపక్షం/ సంగారెడి :** సంగారెడ్డి మున్సిపాలిటీలోని 31వ వార్డు పరిధిలో విద్యానగర్‌లోని సెయింట్ ఆంథోని స్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ప్రావీణ్య సందిర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్బంగా ఓటర్ జాబితా ఓటర్ కంపార్ట్మెంట్ బ్యాలెట్ బ్యాక్స్ తదితర ఏర్పాట్లను పరిశీలించి పోలింగ్ కేంద్రం లోపల బయట భద్రతా ఏర్పాట్లు మౌళిక సదుపాయాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో కల్పించిన సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు . ఓటర్లను ఓటు వేయడానాఇక అనుమతించే ముందు ఏలాంటి గుర్తింపు పత్రాలు పరిశీస్తున్నారని పోలింగ్ సిబ్బందిని ప్రశ్నించగా ఓటర్ ఐడి కార్డు ,ఆదార్ కార్డు వంటి గుర్తింపు పత్రాలను పరిశీలించి అనుమతిస్తున్నట్లు వారు వివరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పదకొండు మున్సిపాలిటీలలో ప్రశాంత





వాతావరణంలో ఎన్నికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉదయం 11 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా 30.67 శాతం పోలింగ్ నమోదైదందని వెల్లడించారు. పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని ఆర్హులైన ఓటర్లు ఎటువంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్‌ను నుండి వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ తీరుతెన్నులను పరిశీలించారు. పోలింగ్ ముగిసే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అడిషనల్ కలెక్టర్ పాండు కు సూచించారు.

## రేపు కార్గో వస్తువుల వేలం

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** ఆర్టీసి కార్గోలో వినియోగదారులు తీసుకువెళ్ళలేని వస్తువులను ఈ నెల 13న శుక్రవారం రోజున మంచిర్యాల కార్గో ఆవరణలో సాయంత్రం మూడు గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల డిపో మేనేజర్ శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు తమ పార్సల్స్‌ను తీసుకోకపోవడం వల్ల కొన్ని వస్తువులు అలాగే ఉన్నాయన్నారు. అటువంటి వాటిని వేలం వేస్తున్నట్లు ఆయన తెలిపారు. మంచిర్యాల చుట్టు పక్కల ప్రాంతాల వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. వేలం సాయంత్రం మూడు గంటల నుండి ఐదు గంటల వరకు ఉంటుందన్నారు.

## రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిన మంత్రి వివేక్

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్



**ప్రజాపక్షం / చెన్నూర్ :** మంత్రి హోదాలో ఉండి ఎన్నికల నిబంధనలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి అప్రజాస్వామికంగా వ్యవహరించడం సిగ్గుచేటని మాజీ ఎంఎల్ఎ, బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ధ్వజమెత్తారు. చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలో మంత్రి వివేక్ వైఖరిని నిరసిస్తూ బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి నల్ల కండువాలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి పోలింగ్ బూత్‌ల వద్ద తిరుగుతూ ఓటర్లను ప్రలోభపెట్టడం మంత్రి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. మున్సిపాలిటీలోని రెండో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బహిరంగంగా డబ్బులు పంచుతుంటే ఎన్నికల కమిషన్ ఏం చేస్తోందని ప్రశ్నించారు. మంత్రి స్వయంగా నిబంధనలను ఉల్లంఘిస్తుంటే అధికారులు ప్రేక్షక పాత్ర పోషించడం శోచనీయమన్నారు. ఈ అక్రమాలపై ఆధారాలతో సహా ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశామని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న మంత్రిపై, కాంగ్రెస్ అభ్యర్థిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార మదంతో ఓటర్లను కొనాలనుకోవడం సాధ్యం కాదని, ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్.. యాప్‌తో ఇబ్బందులు దూరం

### వ్యవసాయ విస్తరణ అధికారి అంజన్న



**ప్రజాపక్షం/కౌటాల :** ఫెర్టిలైజర్ యూరియా బుకింగ్ యాప్ వినియోగం ద్వారా రైతులు ఎరువుల కొనుగోలులో ఎదురయ్యే ఇబ్బందులను దూరం చేసుకోవచ్చని వ్యవసాయ విస్తరణ అధికారి సిహెచ్. అంజన్న తెలిపారు. బుధవారం గుడ్లబోరి రైతు వేదికలో క్లస్టర్ పరిధిలోని రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో యాప్‌లో యూరియా బుక్ చేసుకున్న తర్వాత వచ్చే ఐడి నంబర్ ఆధారంగా డివిజన్ పరిధిలోని ఏ మండలంలోనైనా ఎరువులు పొందవచ్చని వివరించారు. కౌలు రైతులతో పాటు పట్టా లేని భూములకు కూడా పంట నమోదు ప్రక్రియ పూర్తయ్యాక యూరియా బుకింగ్ చేసుకునే వెసులుబాటు ఉందని పేర్కొన్నారు. రైతులు ఎరువులు తీసుకునే సమయంలో బుకింగ్ ఐడి నంబర్, ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ వెంట తీసుకురావాలని, యూరియా కోసం ఇబ్బంది పడకుండా ప్రతి రైతు ఈ యాప్‌పై అవగాహన పెంచుకోవాలని కోరారు. క్లస్టర్ పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

## ముగిసిన రేణుక ఎల్లమ్మ బోనాలు

**ప్రజాపక్షం/ జన్నారం :** జన్నారం గ్రామంలో గత ఐదు రోజులుగా గౌడ కులస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు బుధవారం ముగిశాయి. మంగళవారం రాత్రి మహిళలు ఇంటికొక బోనం చొప్పున డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. బుధవారం ఉదయం ఆలయం వద్ద బైండ్ల కులస్తుల చేత పట్నాలు వేయించి మేకపిల్లను గావు పట్టారు. ఈ వేడుకల్లో గౌడ కులస్తులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయ సమీపంలోని తాటి చెట్టుపై గీతా కార్మికులు చేసిన విన్యాసం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 13 మంది గీతా కార్మికులు ఒకరి తర్వాత ఒకరు తాటి చెట్టు ఎక్కి, పై నుంచి కల్లు కుండను మార్చుకుంటూ కిందకు దిగి ఆ కల్లును అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ వేడుకలతో జన్నారం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గౌడ కులస్తులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు